


## రూ.100 కోట్ల..
# ప్రభుత్వ భూమికి శఠగోపం

### దొడ్డిదారిలో రియల్టర్ కైంకర్యం

- ఓ నిర్మాణ సంస్థకు అడ్డదారిలో అమ్మకం
- నకిలీ డాక్యుమెంట్లతో కోట్లు విలువ చేసే భూమిని కొల్లగొట్టారు
- ఖైరతాబాద్ కేంద్రంగా ఖతర్నాక్ దందా
- లంచాల మత్తులో జిహెచ్ఎంసి అధికారులు
- మామూళ్ల మాయలు ఇరిగేషన్ రెవెన్యూ శాఖలు
- లోప భూయిష్టంగా నిర్మాణ అనుమతులు
- అడ్డు అదుపు లేని రియల్టర్ రవి మోహన్ రెడ్డి ఆగడాలు



### వారసులకు తెలియకుండా 3959 చదరపు గజాల విక్రయం!

**ఇదే సమయంలో గోవిందరావు దేశపాండే వారసులకు చెందిన 3959 చదరపు గజాల భూమిని, వారి అనుమతి లేకుండా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, శ్రీ వాసవి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ సంస్థకు విక్రయించినట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.**

**డిడి 9 వార్త హైదరాబాద్:** రూ.100 కోట్ల ప్రభుత్వ భూమిని తెగ నమ్మిన ఓ రియల్టర్ అనైతిక కబ్జాలకు ఆజ్యం పోస్తూ ప్రభుత్వ ఆస్తికి శఠగోపం పెట్టేసాడు. హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న కబ్జాల కారణంగా ప్రభుత్వ భూములకు రక్షణ కరవు అవుతున్న నేపథ్యంలో ఖైరతాబాద్ సమీపంలో జరిగిన కబ్జా దందా ప్రభుత్వంలో నెలకొని ఉన్న అవినీతికి అర్ధం పడుతుంది. హైదరాబాదులోని బ్రాహ్మణ వాడి బేగంపేటలోని ప్రభుత్వ భూమిని రవి మోహన్ రెడ్డి అనే రియల్టర్ కబ్జా చేసి తెగ నమ్మిన వైనం వివాదాస్పదమవుతుంది. ఖైరతాబాద్ మండల శివారులోని 210 సర్వేనెంబర్లో భూమిని ఆ రియల్టర్ అడ్డదారిలో నకిలీ డాక్యుమెంట్లతో కైవసం చేసుకొని దొడ్డి దారిలో శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు విక్రయించాడు. దీంతో ఆ సంస్థ అడ్డదారి నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. రూ.100 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని అడ్డగోలుగా కబ్జాలు చేసి విక్రయిస్తున్న రియల్టర్కు అవినీతి అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో కబ్జాలకు తెగబడ్డారు. హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ మండల శివారు బ్రాహ్మణవాడి, బేగంపేట పరిధిలోని సర్వే నెంబర్ 210లో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి ఓ ప్రైవేట్ నిర్మాణ సంస్థ భారీగా సొమ్ము చేసుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలిస్తే ఈ వ్యవహారంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోంది. రెవిన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 210లో మొత్తం భూమి రెండు ఎకరాలు మాత్రమే. ఈ భూమిని మనోహర్ కేవులేకర్ 1923లో కొనుగోలు చేశాడు. అనంతరం 1924లోనే నారాయణరావుకు - 2420 చదరపు గజాలు, సీతాబాయి భర్త రామారావుకు - 638 చదరపు గజాలు విక్రయించాడు. మనోహర్ కేవులేకర్‌కు నలుగురు అన్నదమ్ములు, ఒక చెల్లెలు తులసిబాయి ఉండటంతో మిగిలిన భూమి ఇంటిని గిఫ్ట్ డీడ్ ద్వారా కుటుంబ సభ్యులకు రాసిచ్చారు.

### గిఫ్ట్ డీడ్లు – వారసత్వ భూముల పేరుతో మాయ

తులసిబాయికి నర్సింగరావు దేశపాండే, గోవిందరావు దేశపాండే అనే కుమారులు, కుమార్తె శకుంతల తారాబాయి ఉన్నారు. శకుంతల తారాబాయి కుమార్తెల భర్తలు మరణించడంతో, 1982లో తులసిబాయి ఇద్దరికీ కలిపి 829 చదరపు గజాలను గిఫ్ట్ డీడ్ ద్వారా ఇచ్చింది. అన్ని విక్రయాలు, గిఫ్ట్ డీడ్లను కలిపి లెక్కిస్తే - మొత్తం భూమి 9680 చదరపు గజాలు అందులో ఇప్పటికే విక్రయించిన భూమి 3887 చదరపు గజాలు మిగిలిన భూమి 5793 చదరపు గజాలు మాత్రమే కానీ 7919 చదరపు గజాలు ఎక్కడి నుంచి



వచ్చాయి? అన్నదే ఇప్పుడు ప్రశ్నగా మిగిలిపోయింది ఇక్కడే అధికారులు చేసిన అవినీతి తేటతెల్లం అయింది,ఏ స్థాయిలో ముడుపులు పుచ్చుకుంటే లేనిది ఉన్నట్టు చిత్రీకరిస్తారో ఇట్టే తెలిసిపోతుంది. అసల విషయానికి వస్తే నర్సింగరావు దేశపాండే, గోవిందరావు దేశపాండే పేర్లపై 7919 చదరపు గజాల భూమి ఎలా నమోదైంది? రెండు ఎకరాల భూమిలో అంత స్థలం రావడం ఎలా సాధ్యమైంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### అగ్రిమెంట్–జీపీఏ–సేల్ డీడ్ పేరుతో అమ్మకాలు

నర్సింగరావు దేశపాండే కుమారుడు లక్ష్మీకాంత్ దేశపాండే డాక్యుమెంట్ నెంబర్ 70/2013 ద్వారా అగ్రిమెంట్ సేల్,జీపీఏ చేసుకుని, డాక్యుమెంట్ నెంబర్ 71/2013 ద్వారా 1200 చదరపు గజాలు, డాక్యుమెంట్ నెంబర్ 72/2013 ద్వారా మరో 800 చదరపు గజాలు, ఎస్వి & ఆర్ఎస్ కన్స్ట్రక్షన్స్కు విక్రయించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ లావాదేవీల్లో రవి మోహన్ రెడ్డి కూడా భాగస్వామిగా ఉన్నట్లు తెలుస్తోంది.

### జీహెచ్ఎంసీ అనుమతుల్లో భారీ అవకతవకలు

వాస్తవంగా మిగిలిన భూమి 5793 చదరపు గజాలే అయినప్పటికీ, జీహెచ్ఎంసీ అధికారులు శ్రీ వాసవి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు 6456.9 స్క్వేర్ మీటర్లకు అనుమతులు జారీ చేయడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండానే, క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేయకుండా, అదనంగా 1027.61 చదరపు గజాల ప్రభుత్వ భూమికి కూడా లీగల్ అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి, 1027.61 చదరపు గజాల ప్రభుత్వ భూమి ఏ సర్వే నెంబర్ నుంచి ఆక్రమించబడిందో తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కోర్టులో కేసు... నిర్మాణాలపై స్టే

తమకు తెలియకుండా భూమిని విక్రయించారని ఆరోపిస్తూ గోవిందరావు దేశపాండే వారసులు సికింద్రాబాద్ కోర్టును ఆశ్రయించారు. ఓఎస్ పార్ట్ ఆఫ్ 2025గా నమోదు అయిన ఈ కేసును కోర్టు స్వీకరించినట్లు వారు తెలిపారు. కేసు పరిష్కారం అయ్యే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని కోర్టు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు అయినప్పటికీ కోర్ట్ ఆదేశాలను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు స్పందించకపోవడంతో బాధితులు కలెక్టర్ ని కోరుతున్నారు కోర్ట్ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.




